సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సిరి. పక్కన డిఇఒ శామ్యూల్ పాల్

'కీటకం' కలవరం



- జిల్లాలో విస్తరిస్తున్న స్క్రబ్ టైఫస్
- భయాందోళన అవసరం లేదంటున్న వైద్యులు

కొత్త రకం కీటకం కలవర పెడుతోంది. స్క్రబ్ టైఫస్ కేసులు జిల్లాలో విస్తరిస్తుండటంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే సరిపోతుందని, భయాందోళన అవసరం లేదని వైద్యులు చెబుతున్నారు..

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

రాష్ట్రంలో వేగంగా విస్తరిస్తున్న 'స్క్రబ్ టైఫస్' వ్యాధి జిల్లా ప్రజలను కలవర పెడుతుంది. ప్రస్తుతం శీతాకాలం కావడంతో ఈ వ్యాధి ఉధృతి మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. జిల్లాలో కేసులు వెలుగు చూస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజల్లో ఆందోళన నెలకొంది. జనవరి నుంచి ఇప్పటి వరకూ జిల్లాలో 508 మంది నమూనాలు పరీక్షించగా 38 కేసులు నమోదయ్యాయి. స్క్రబ్ టైఫస్ అనేది నల్లిని పోలిన చిన్న కీటకమని, రికెట్సియా కుటుంబానికి చెందిన ఓరియంటియా సుట్సుగముషి అనే బ్యాక్టీరియా వల్ల వ్యాధి వస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఇది కుడితే శరీరంపై నల్లని మచ్చ, దద్దుర్లు ఏర్పడతాయి, వారం, పది రోజుల తర్వాత జ్వరం, వణుకు, తలనొప్పి, కండరాల నొప్పులు, జీర్ణసమస్యల రూపంలో ఇన్ఫెక్షన్ బయటపడుతుంది. సకాలంలో గుర్తించి చికిత్స చేయించుకోకపోతే శ్వాస సంబంధిత సమస్యలు, మెదడు, వెన్నెముక ఇన్ఫెక్షన్లు, మూత్రపిండాలు దెబ్బతినడం వంటి ఇబ్బందులు ఎదురవ్వడం ఖాయమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం శీతాకాలం కావడంతో ఈ వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం వాతావరణంలో ఏర్పడిన మార్పుల కారణంగా అనేకమంది వివిధ వ్యాధులతో సతమతమవుతున్నారు. స్క్రబ్ టైఫస్ వ్యాధితో ఇంకా అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ వ్యాధిని నిర్ధారించుకోలేక వెలుగులోకి రాని అనేక కేసులు ఉన్నట్లు సమాచారం ప్రస్తుతం డెంగీ, టైఫాయిడ్ వంటి సమస్యలతో సామాన్యులు సతమతమవుతున్న పరిస్థితి ఉంది. కీటకం కుట్టిన చోట నల్లటి మచ్చ ఏర్పడడంతో పాటు దద్దుర్లు, జ్వరం, ఇతర లక్షణాలు కనుక కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి...

స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల తాగు జాగ్రత్తలు తీసుకుంతే అపాయం నుంచి బయట పడొచ్చు అని వైద్యులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చెట్లు, పొదలు, పంట చేలు దగ్గర చికర్స్ (నల్లిలాంటి చిన్న పురుగు) కుడితే ఈ వ్యాధి వస్తుంది. దీని వలన 7 నుంచి 14 రోజుల్లో జ్వరం, వణుకు, తలనొప్పి, శరీరం నొప్పులు, కండరాల నొప్పులు, వాంతులు, జీర్ణ సమస్యలు, కుట్టిన చోట నల్లని మచ్చ లేదా దద్దుర్లు వంటి లక్షణాలు బయట పడతాయి. ఇటువంటి లక్షణాలు ఉంటే ఆలస్యం చేయకుండా తక్షణం సమీప ప్రభుత్వ, ప్రయివేట్ ఆసుపత్రిలో పరీక్ష చేయించుకోవాలి. ఇంటి చుట్టూ పొదలు, కలుపు మొక్కలు తొలగించాలి. దుమ్ము, మట్టి, నీటి నిల్వలు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలి. పొలాల్లో పని చేసేటప్పుడు పొడవైన చేతులు, కాళ్లతో ఉన్న బట్టలు ధరించాలి. చెత్త కాడలు, పొదల్లో కూర్చోకూడదు. పనికి వెళ్లి వచ్చిన వెంటనే స్నానం చేసి బట్టలు ఉతుక్కోవాలి. నిర్లక్ష్యం చేస్తే అవయవాల పనితీరు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది.

గుర్తించి చికిత్స చేస్తే నయం

ఇది ఒక ఇన్ఫెక్షన్. ఆ పురుగు కుట్టడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించదు. కుట్టిన చోట నల్ల మచ్చలాగా వస్తుంది. దద్దుర్లు, జ్వరం, తలనొప్పి వస్తాయి. యాంటీబాడీస్ (ఐజిఎం) పరీక్ష చేసి గుర్తించి చికిత్స చేస్తే నయం అవుతుంది. ఒక వారం చికిత్స చాలు. జిజిహెచ్‌కు వచ్చిన కేసులన్నీ రికవరీ అవుతున్నాయి. ప్రస్తుతం మూడు యాక్టివ్ కేసులే ఉన్నాయి.

- డాక్టర్ డి శ్రీరాములు, జిజిహెచ్ జనరల్ మెడిసిన్ విభాగం హెచ్‌ఓడి.

సరిపడా మందులు ఉన్నాయి

ఈ వ్యాధి తీవ్రమైనది కాదు. తక్షణ చికిత్సతో పూర్తిగా నయం అవుతుంది. ఒరియెంటియా సుట్సుగముశి అనే బ్యాక్టీరియాతో పాడిపొలాలు, దట్టమైన పొదలలో ఉండే చిగ్గర్ మైట్ లార్వా కాటుతో వ్యాపిస్తుందని వివరించారు. అధికజ్వరం, తలనొప్పి, శరీరనొప్పులు, దద్దుర్లు, కాటు దగ్గర నల్లరంగుపట్టు (ఎస్కార్) లక్షణాలు వుంటాయని అన్నారు. మూడు రోజులకుపైగా జ్వరం ఉంటే సమీప ఆరోగ్య కేంద్రాలకు వెళాలఇ. డాక్సీసైక్లిన్, అజిత్రోమైసిన్ వంటి మందులు జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో సరిపడా నిల్వలో ఉన్నాయి. ఐడిఎస్‌పి, ఎపిడామిక్ బృందాలు చురుకుగా ఫీల్డ్ మానిటరింగ్ నిర్వహిస్తుయి. స్క్రబ్ టైఫస్ నివారించగలిగినదే, చికిత్స చేయగలిగినదే.

- డాక్టర్ ఎల్ భాస్కర్, డిఎంహెచ్ఓ.

విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట

- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి
- ఆకట్టుకున్న సైన్స్ ప్రాజెక్టులు, నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని,పాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రుల మధ్య సుస్థిర సమన్వయం కోసం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్-3.0 ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి పేర్కొన్నారు. శుక్రవారం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులను కలెక్టర్ తిలకించి, అభినందించారు. సేంద్రీయ వ్యవసాయం, రిచ్‌విటమిన్ గార్డెన్, పునరుత్పాదక ఇంధన పార్క్, వాక్యూమ్ క్లీనర్ తదితర సైన్స్ ఎగ్జిబిషన్ ప్రాజెక్టలను పరిశీలించి, విద్యార్థులు వివరిస్తున్న తీరును కలెక్టర్ అభినందించారు.. నిత్య జీవితంలో ఈ ప్రాజెక్టులను ఎలా ఉపయోగించాలని తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. బాల్యవివాహాల నివారణపై విద్యార్థుల ప్రదర్శించిన కళారూపాలను వీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ పట్ల స్ఫూర్తి కలిగించేలా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులందరూ ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధన వైపు కృషి చేయాలని సూచించారు. 'నేను కూడా చదువు మీదే దృష్టి పెట్టి రోజుకు 14 గంటలు చదివి మెడిసిన్ సీటు సాధించాను. తర్వాత గ్రూప్-1 పరీక్షల్లో విజయంతో ఈరోజు జిల్లా కలెక్టర్‌గా మీ ముందున్నాను. నాకు ఈ స్థాయి రావడానికి నా తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత, కష్టపడి చదివిన శ్రమ కారణం' అని ఆమె విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు వచ్చినా చదువును విడిచిపెట్టకూడదని, ఎ.సబ్జెక్టు పట్ల భయం ఉంటే అదే సబ్జెక్టులో ఎక్కువగా సాధన చేసి ఆ విషయంపై పట్టు సాధించాలని సూచించారు. భయపడే సబ్జెక్టును బలహీనతగా కాకుండా అవకాశం గా తీసుకుని, ఆ సబ్జెక్టులో మాస్టర్‌గా కావడానికి సంకల్పించండి అని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు. పిల్లలు ఎప్పుడూ ఆనందంగా, సానుకూల ఆలోచనలతో ఉండాలని, ఇతరులకు సహాయం చేసే మనస్తత్వం పెంచుకోవాలని, తల్లిదండ్రులు పిల్లలతో సాన్నిహితంగా ఉండి, వారి విద్యాభ్యాసాన్ని నిరంతరం ప్రోత్సహించాలని ఆమె సూచించారు. విద్యావ్యవస్థను అభివృద్ధి పరిచి, విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించే విధానాన్ని పెంచడం, బోధన, అభ్యసనంలో నాణ్యత తీసుకురావడం కోసం గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులు, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పక్కనే భోజనం చేస్తున్న విద్యార్థిని యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. బాగా చదువుకోవాలని సూచించారు. అంతకుముందు డిఇఒ మండల విద్యా శాఖాధికారి, పాఠశాల హెడ్మాస్టర్ విద్యాభివృద్ధి, వందరోజుల యాక్షన్‌ప్లాన్ గురించి వివరించారు. జిల్లా విద్యా శాఖాధికారి శామ్యూల్‌పాల్, స్టేట్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్‌ప్రాస్ట్రక్చర్ డైరెక్టర్ నాగమణి, మండల విద్యాశాఖాధికారి వనజ, తహశీల్దార్ ఆంజనేయులు, పాఠశాల చైర్మన్ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ డాక్టర్ సిరి, డిఇఒ శామ్యూల్ పాల్

ప్రమాదంలో ప్రభుత్వ విద్య

- మాజీ ఎమ్మెల్యే ఎంఎ.గఫూర్
- రెండోరోజు ఎస్ఎఫ్ఐ జిల్లా 50వ స్వర్ణోత్సవ మహాసభలు

ప్రజాశక్తి-ఆలూరు

మనువాదం, ఆర్ఎస్ఎస్ భావాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయని, వాటి నుంచి విద్యారంగాన్ని, విద్యార్థులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఎస్ఎఫ్ఐ కార్యకర్తపైనా ఉందని మాజీ ఎమ్మెల్యే ఎంఎ.గఫూర్ తెలిపారు. శుక్రవారం ఆలూరులో ఎస్ఎఫ్ఐ జిల్లా 50వ స్వర్ణోత్సవ మహాసభలు రెండో రోజు కొనసాగాయి. ఇబ్రహీం ఫంక్షన్ హాలులో ఎస్ఎఫ్ఐ మండల మాజీ కార్యదర్శి గోపాల్ ప్రాంగణంలో జిల్లా అధ్యక్షులు సాయి ఉదయ్ అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ ప్రతినిధుల సభ జరిగింది. అంతకుముందు ఎస్ఎఫ్ఐ జెండాను సాయి ఉదయ్ ఆవిష్కరించారు. అశువులు బాసిన వీర నాయకులు భగత్ సింగ్, సీతారామ్ ఏచూరి, మండల మాజీ కార్యదర్శి గోపాల్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహాసభనుద్దేశించి గఫూర్ మాట్లాడారు. నూతన విద్యా విధానంలో మనువాదం, మూఢ నమ్మకాలను, హంతకులను గొప్పవారిగా, దేశ ద్రోహులను దేశభక్తులుగా, అబద్ధాలను నిజాలుగా చూపిస్తూ పాఠ్యాంశాల్లో చేర్చుతున్నారని మండిపడ్డారు. కేంద్రంలో ఎన్‌డిఎ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాల విధానాలతో అభివృద్ధి పేరిట కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా సాగు భూములను కేటాయిస్తూ రైతులను కుదేలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో అదాని, అంబానిలకు రూ.లక్షల కోట్లు సబ్సిడీలు, రుణాలు మాఫీ చేసిన బిజెపి ప్రభుత్వం రైతులకు మాత్రం ఉచిత ఎరువులు, విత్తనాలు, రుణ మాఫీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్లను పూర్తి చేస్తే రైతులు, వ్యవసాయ కూలీల వలసలు ఆగిపోతాయన్నారు. విద్యార్థులు చదువుకునేందుకు, యువతకు పరిశ్రమలు వస్తే ఉపాధి కలుగుతుందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ... యువత, విద్యార్థులకు ఉచిత విద్య, ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని విమర్శించారు. నాణ్యమైన మద్యం అందిస్తామని చెబుతున్న నాయకులు.. నాణ్యమైన విద్య, ఉపాధి కల్పిస్తామని భరోసా ఇవ్వలేకపోతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ రాజ్యమేలుతున్నాయని, వీటిని బద్దలు కొట్టాలంటే యువత, విద్యార్థులే నడుం బిగించాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రంగప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్ బాబు, నాయకులు మేదేహాల్ వీరేష్ ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితాలపై మాట్లాడారు. ఆలూరు ఎస్ఎఫ్ఐ వ్యవస్థాపకులు పంపావతి, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు మల్లేష్, గోపాల్, రామాంజినేయులు, ఎస్‌కె.గిరి, చంద్ర, పరమేష్, నారాయణ స్వామి, హనుమంతు, జిల్లా ఉపాధ్యక్షులు సంయుక్త, శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మైనా, సహాయ కార్యదర్శి గోవర్ధన్, ఆలూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, ఉమేష్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలో మాట్లాడుతున్న గఫూర్

ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

నేలను కాపాడుకోవడం అందరి బాధ్యత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా ఇఫ్కో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నానో ఎరువుల అవగాహన సదస్సుకు కర్నూలు డిఎఒ వరలక్ష్మి సహాయ సంచాలకులు సలిరెడ్డి, ఇఫ్కో ఎస్ఎంఎం, బిఎల్ రాజు, కల్లూరు ఎఒ విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు. డిఎఒ వరలక్ష్మి మాట్లాడుతూ భూమిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. అందుకు రైతులు అందరూ సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. నానో ఎరువులు వాడకం పెంచుకోవడం ద్వారా భూమిని కాపాడుకోవడమే కాకుండా మన చుట్టూ ఉన్న పరిశరాలను కూడా కాలుష్యం బారి నుండి రక్షించుకోవచ్చని తెలిపారు. ఇఫ్కో ఎస్ఎంఎం రాజు మాట్లాడుతూ నానో ఎరువుల వాడకం, వాటి విధానం, పని తీరు గురించి వివరించారు. నంద్యాల, కర్నూలు జిల్లా డీలర్లు, సొసైటి సిబ్బంది, కర్నూలు నంద్యాల ఇఫ్కో జిల్లా మేనేజర్లు మహేష్, మధు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎఒ వరలక్ష్మీ

మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌పి విక్రాంత్ పాటిల్

హోంగార్డుల సంక్షేమమే ముఖ్యం

మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్‌పి విక్రాంత్ పాటిల్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

హోంగార్డుల సంక్షేమమే ముఖ్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ అన్నారు. 63వ హోంగార్డు రైజింగ్ డే సంధర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో కర్నూలు అమీలియో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మెగా మెడికల్ క్యాంపును ఎస్‌పి ప్రారంభించారు. హోంగార్డు సిబ్బంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి డాక్టర్లు తగిన సూచనలు, సలహాలు తెలిపారు. ఎస్‌పి మీడియాతో మాట్లాడుతూ.. హోంగార్డులకు, హోంగార్డు కుటుంబాలకు అమీలియో హాస్పిటల్ ఆధ్వర్యంలో 10 మంది డాక్టర్లతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేయించడం జరిగిందన్నారు. ఆరోగ్య సమస్యలుంటే ప్రాథమిక దశలోనే గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యాన్సర్ , గైనకాలజీ, పాప్ స్మియర్, బిపి, షుగర్, ఈ సి జి, టుడి ఎకో కార్డియాలజీ, హిమో గ్లోబిన్ టెస్ట్ వంటి తదితర ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారు తమ విధులను బాగా నిర్వహించవచ్చున్నారు. వైద్యుల బృం దాన్ని అభినందిస్తున్నా మన్నారు. కర్నూలు అమీలియో హాస్పిటల్ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ జబ్బులు ఏమైనా ఉంటే ఆరోగ్య భద్రత స్కీమ్ కింద వైద్య పరీక్షలు చేయించు కుని జాగ్రత్తలు తీసుకోవచ్చున్నారు. అమీలియో హాస్పిటల్ వైద్యుల బృ ందాన్ని శాలువ, మెమెంటోలతో జిల్లా ఎస్పీ సత్కరించారు. ఎఆర్ అడిషనల్ ఎస్‌పి కృష్ణమోహన్ , కర్నూలు డిఎస్‌పి బాబు ప్రసాద్, హోంగార్డు డిఎస్‌పి ప్రసాద్, పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి , అమీలియో హాస్పిటల్ డాక్టర్లు, హోంగార్డుఆర్ఐపోతలరాజు,జావేద్,నారాయణ,ఆర్ఎస్ఐలు,పోలీసులు పాల్గొన్నారు

రైల్వే బోర్డ్ చైర్మన్‌కు సిపిఎం ప్రతినిధి బృందం వినతి

-కర్నూల్ సిటీ రైల్వే సమస్యలు పరిష్కరిస్తామని చైర్మన్ హామీ
-సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్ వెల్లడి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరం నుండి విజయవాడకు కర్నూలు ప్రజలకు రైల్వే సౌకర్యాలు కల్పించాలని నవంబర్ మొదటి వారంలో సిపిఎం పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టిందని కర్నూల్ నగర ప్రజలకు రైల్వే సౌకర్యాలు ఏమాత్రం లేవని సిపిఎం లోకసభ సభ్యుడు సచ్చిదానందం, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు వెంకట్, జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ కలిసి రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్‌కు వినతి పత్రం ఇచ్చారు. సమస్యలపై చర్చించారు. చైర్మన్ కొన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఢిల్లీ నుంచి కర్నూలు సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ వినతి పత్రంలో కర్నూలు నుండి విజయవాడకు ఇంటర్సిటీ రైలు నడపాలని, రద్దు చేసిన మచిలీపట్నం రైలును పునరుద్ధరించాలని, కాచిగూడ నుండి గుంటూరు వరకు వెళ్లే రైలును విజయవాడ వరకు పొడిగించి సమయాన్ని మార్చాలన్నారు. కర్నూలు నుండి ముంబాయి, సూరత్ , కాకినాడ, విశాఖపట్నం నగరాలకు నేరుగా రైళ్లను నడపాలని, పెండింగులో ఉన్న రైల్వే వ్యాగన్ వర్క్ షాపును త్వరగా పూర్తి చేయాలని, మంత్రాలయం నుండి శ్రీశైలం వరకు కొత్త రైల్వే లైన్ వేయాలని, దూపాడు నుండి నంద్యాల వరకువయా ఓర్వకల్ మీదుగా రైల్వే లైన్ పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. కొత్త రైల్వే లైన్ల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరినట్లు గౌస్ దేశాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. చైర్మన్ రైళ్ల గురించి పరిశీలించండని అధికారులకు ఆదేశించారని తెలిపారు. గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ సిపిఎం తమిళనాడు రాజ్యసభ సభ్యులు సచ్చిదా నందన్, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు వెంకట్ సహకారంతో ఈ ప్రయత్నం చేశామని తెలిపారు. కొన్ని సమస్యలైనా పరిష్కారం కావడానికి అవకాశం ఏర్పడిందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మరిన్ని సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో సిపిఎం చేపట్టే ఉద్యమాలకు ప్రజలు సహకరించాలని కోరారు

ఢిల్లీలో రైల్వే చైర్మన్‌కు వినతి ఇస్తున్న సిపిఎం బృందం

విద్యుత్ అదాలత్‌తో సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి- వెల్దుర్తి

విద్యుత్తు సమస్యల పరిష్కార వేదికతో వినియోగదారులకు సత్వర న్యాయం అందుతుందని ప్రత్యేక విద్యుత్తు అదాలత్ ఛైర్పర్సన్, విశ్రాంత న్యాయమూర్తి శ్రీనివాస అంజనేయమూర్తి అన్నారు. వెల్దుర్తిలోని విద్యుత్తు ఉపకేంద్రం కార్యాలయం ఆవరణలో కర్నూలుటౌన్, కర్నూలు రూరల్, కృష్ణగిరి, వెల్దుర్తి, ఓర్వకల్లు, కల్లూరు మండలాలకు సంబంధించి విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్తు సమస్యల పరిష్కారం విషయంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తే పరిష్కార వేదిక దృష్టికి తీసుకవస్తే వెంటనే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. వెల్దుర్తి, ఓర్వకల్లు, కర్నూలు మండలాలలో ఇనుప విద్యుత్తుస్తంబాల మార్పు చేపట్టాలని పరిష్కార వేదికలో వినియోగదారులు విన్నవించారు. వెల్దుర్తిలో శాశ్వత విద్యుత్తు బిల్లుల చెల్లింపు కేంద్రం ఏర్పాటుచేయాలని ప్రజలు చిన్నవించారు. ఎస్ఇ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు అందించిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు సోలార్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీని వినియోగించుకుని సోలార్ ఏర్పాటుతో మిగులు విద్యుత్తుతో ఆదాయం పొందవచ్చని ఆయన సూచించారు. కార్యక్రమంలో పరిష్కార వేదిక సభ్యులు మధుకుమార్, శ్రీనివాసబాబు, విజయలక్ష్మి, ఎస్ఎఒ చిన్న రాఘవులు, డిఇ శేషాద్రీ, ఏడీ సుబ్బన్న, వెల్దుర్తి ఇన్‌ఛార్జి ఎఇ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గాయత్రీ ఎస్టేట్ కూడలి కుదింపు వేగవంతం

ట్రాఫిక్ ఇబ్బందులను తొలగింపునకు ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు గాయత్రీ ఎస్టేట్ కూడలి కుదింపు పనులు వేగ వంతం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన కుదింపు పనులను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరిగిపోతోందని, వీలైనంత వేగంగా ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే రహదారుల విస్తరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయని పేర్కొన్నారు. గాయత్రీ ఎస్టేట్ కూడలి వద్ద కూడలి వెడల్పు ఉండటం కారణంగా వాహనదారుల ఇబ్బందులను దష్టిలో ఉంచుకుని కూడలిని కుదింపు చేస్తున్నామని పేర్కొన్నారు. రాజ్ విహార్ వైపు 15 అడుగులు, సి.క్యాంపు వెళ్ళే వైపు 9 అడుగులు తొలగిస్తున్నామని, రూ.28 లక్షలతో చేపడుతున్న ఈ పనులు మూడు వారాల్లో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎంఇ మనోహర్ రెడ్డి, డిఇఇ పవన్‌కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇఎన్‌టి విభాగంలో వైద్యుల కొరత

- కొరవడిన వైద్యం, టీచింగ్ భారం
-సకాలంలో వైద్యం అందక రోగుల ఇబ్బంది
-ఒపి విభాగంలో కనీస సౌకర్యాలు కరువు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఇఎన్‌టి విభాగంలో వైద్యుల కొరత వేధిస్తోంది. దానితో సకాలంలో వైద్యం అందక రోగులు తీవ్రఅవస్థలు పడుతుంటే వున్న వైద్యులపై అదనపు భారం పడుతుంది. ఇఎన్‌టి విభాగంలో రెండు యూనిట్లు ఉండి ఇద్దరు ప్రొఫెసర్స్, ఒక అసోసియేట్ ప్రొఫెసర్, నలుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్స్, ముగ్గురు సీనియర్ రెసిడెన్సీలో ఉండాలి. కాని ఒక ప్రొఫెసర్ రాజమండ్రికి బదిలీ కాగా మరో ప్రొఫెసర్ రిటైర్డ్ కావడంతో రెండు ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్నఒక్క అసోసియేట్ ప్రొఫెసర్ రెండు యూనిట్లను చూస్తున్నారు. నలుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లలో ఇద్దరు రీడిప్లాయిడ్‌తో ఇతర కాలేజీలలో ఉంటున్నారు. ఆ కాలేజీలో ప్రైవేటుపరం అయితే తప్ప వారు ఇక్కడికి రాలేరు. ఉన్న ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌లో ఒకరు మెడికల్ గ్రౌండ్స్‌తో లాంగ్ లీవ్‌లో ఉన్నారు. ప్రస్తుతం ఒక అసోసియేట్ ప్రొఫెసర్, ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ మాత్రమే అందుబాటులో ఉన్నారు. ఉన్న ఒక్క అసిస్టెంట్ ప్రొఫెసర్ కుడా సదరన్ క్యాంపులో ఉండాల్సిన వస్తుంది. ఉన్నఅసోసియేట్ ప్రొఫెసర్ కుడా కానక్లయిర్ కమిటీ చైర్మన్ కూడా కావడంతో ఆ పని అదనంగా వీరి పై ఉంటుంది. దీంతో తగినంత మంది వైద్యులు అందుబాటు లేక రోగులకు సరైన వైద్యం సకాలంలో అందలేని పరిస్థితి ఏర్పడుతున్నాయి. వీటితోపాటు 250 ఎంబిబిఎస్ విద్యార్థులకు టీచింగ్, ఎనిమిది మంది పేజీలకు ట్రైనింగు ఇవ్వాల్సి ఉంటుంది. వీరే క్లినికల్‌గా ప్రతిరోజు ఓపిలు చూడటం, సర్జరీలు చేయడం, ఎమర్జెన్సీ భాగంలో వైద్యాన్ని అందించాల్సి ఉంది. ప్రస్తుతం ప్రతిరోజు ఓపిలు 200కు పైగా ఓపిలు వారంలో నాలుగు మేజర్ సర్జరీలు, ఎనిమిది మైనర్ సర్జరీలో ప్రస్తుతం నిర్వహిస్తున్నారు. తగినంతమంది వైద్యులు లేకపోవడంతోటి ఉన్న వైద్యుల పైనే అదనపు భారం పడుతుంది. ఉన్న వైద్యులు కూడా సెలవులు పడితే రోగులకు వైద్యం సకాలంలో అందక ఇబ్బంది పడే పరిస్థితిలు ఇఎన్‌టి విభాగంలో నెలకొన్నాయి. ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ త్వరగా భర్తీ చేయకపోతే పీజీ సీట్లు ప్రమాదంలో పడే పరిస్థితులు వున్న విమర్శలు వున్నాయి.

ఒపి విభాగంలో సౌకర్యాల కొరత

ఒపి విభాగంలో వైద్యులు, వైద్య విద్యార్థులు సిబ్బంది సుమారు 15 నుంచి 20 మంది పనిచేస్తున్నారు. కానీ వారి కనీస అవసరాలు తీర్చుకోవడం కోసం ఇబ్బంది పడే పరిస్థితి వుంది. ఇంతమందికి ఒక్క టాయిలెట్ మాత్రమే ఉండి అది కూడా ఇండియన్ టాయిలెట్ కావడంతో సీనియర్ వైద్యులు, సిబ్బంది అవస్థలు పడే పరిస్థితి నెలకొంది. వారికి కాలసిన పద్ధతులలో తగినన్ని బాత్ రూమ్స్ ఏర్పాటు చేయడంలో ఆసుపత్రి అధికారులు దృష్టిసారించాలి. గతంలో వినికిడి పరీక్ష నిర్వహించే గది పెచ్చులూడి పడిపోయే ప్రమాదంలో ఉంది. దానికి సరైన మరమ్మతులు ఏర్పాటు చేయాలి. ఇప్పటికైనా ప్రభుత్వం, ఆసుపత్రి వైద్యాధికారులు ఇఎన్‌టి రోగుల అవస్థలను గమనించి తగినంత మంది వైద్యుల నియమించాలని, ఒపి విభాగంలో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని రోగుల అభిప్రాయపడుతున్నారు.

కొత్తిమీర రైతు కుదేలు

-రెండు వారాలుగా కొత్తిమీర ధర పతనం -పంటను వదిలేస్తున్న రైతులు

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

గత రెండు వారాలుగా కొత్తిమీర ధర కనిష్టతాయికి దిగజారి పోవడంతో కొత్తిమీర సాగు రైతులు కుదేలవుతున్నారు. ఆరుగాలం శ్రమించి కొత్తిమీర సాగుచేసిన రైతులకు ధర పతనంతో కష్టాలు తప్పడం లేదు. పెట్టిన పెట్టుబడి కూడా చేతికి అందకపోవడంతో రైతులు బోరుమంటున్నారు. గత రెండు వారాలుగా కొత్తిమీర రైతుల పరిస్థితి దారుణంగా తయారయింది. రైతులు మార్కెట్లో కొత్తిమీరను బాక్స్ రూ100 అమ్ముతున్నారు. ఒక బాక్స్‌లో 40 కట్టలు ఉంటున్నాయి. ఇదే కట్టను 10 కట్టలుగా చేసి బహిరంగ మార్కెట్లో వ్యాపారులు రూపాయికి ఒకకట్ట చొప్పున అమ్ముతున్నారు. వ్యాపారుల సైతం పెద్దగా రాబడి లేకపోవడంతో కొత్తిమీరను మార్కెట్లోని వదిలి వెళుతున్నారు. రవాణా చార్జీలు సైతం గిట్టుబాటు కాకపోవడంతో ఓ వ్యాపారి తన సరుకును కర్నూలు నగరంలో ఆనంద్ థియేటర్ నుంచి హంద్రీ మీదుగా కిసాన్ ఘాటుకు వెళ్లే బ్రిడ్జి వద్ద బొలెరోలో ఆపి అందులోని సరుకును హంద్రీలోకి పారవేశారు. ఇది గమనించిన కొంతమంది స్థానికులు కొత్తిమీర బాక్సుల్లో నుంచి కట్టలను చేత పట్టుకొని వెళ్లారు. ఇది కొత్తిమీర వ్యాపారి పరిస్థితి ఇలా ఉంటే రైతుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. కాగా రెండు నెలల క్రితం ఇదే కొత్తిమీర బాక్స్ ధర గరిష్టంగా రూ. 800 పలికినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కొత్తిమీర ధర పతనం అటు రైతులకు తీవ్ర నష్టాన్ని మిగుల్చుతుండడంతో రైతులు కొత్తిమీర కోతను కూడా కోయడం మానేసి పొలాల్లోనే వదిలేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా కొత్తిమీర రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రెడ్ మార్క్ తొలగించాలి

- కల్లుబావి వాసుల నిరసన

ప్రజాశక్తి - ఆదోని

సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపడుతున్న ప్రజలు

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కల్లుబావి బీసీ కాలనీని రెడ్ మార్క్‌లో ఉంచారని, వెంటనే తీసేయాలని కల్లుబావి వాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం తహశీల్దార్, సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. స్థానికు చేపట్టిన ధర్నాకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు, సిఐటియు పట్టణ అధ్యక్షులు గోపాల్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పట్టణంలోని కల్లుబావి ప్రాంతంలో బీసీ కాలనీవాసులు సర్వే నెంబర్ 307లో 3.65 ఎకరాల్లో 90 మంది నివాసం ఉంటున్నారని తెలిపారు. 2019వ సంవత్సరంలో రెవెన్యూ అధికారులు ఈ సర్వే నెంబర్‌కు రెడ్ మార్క్ వేశారని చెప్పారు. రెడ్ మార్క్ ఉండడం వల్ల ఇంటి స్థలాలు వారసత్వం వారికి ట్రాన్స్‌ఫర్ కావడం గాని ఇల్లు, ఇళ్ల స్థలాలు అమ్మడం గాని కొనడం గాని జరగడం లేదన్నారు. అవసరాలకు బ్యాంకు రుణం కూడా ఇవ్వడం లేదని బీసీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తహశీల్దార్, సబ్ కలెక్టర్ స్పందించి రెడ్ మార్క్‌ను తొలగించాలి. లేనిచో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాలనీ సందర్శించి పరిస్థితులను అంచనా వేయాలని కోరారు. అధికారులకు వినతిపత్రం అందజేశారు. సమస్య పరిష్కరించాలని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ హామీ ఇచ్చారు. డి.లక్ష్మన్న, వెంకటేష్, బీసీ కాలనీవాసులు కె.రాముడు, మస్తాన్‌వలీ, కె.చంద్ర, బీరప్ప, హనుమంతు, వీరేష్, ఈరన్న, చిన్నస్వామి, రామాంజిని ఉన్నారు.

ఈరన్న స్వామి భక్తులకు మెరుగైన సేవలు

- డిప్యూటీ కమిషనర్ వాణి

ప్రజాశక్తి - కౌతాళం

ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న వాణి

శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రంలో భక్తులకు మెరుగైన సేవలు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు డిప్యూటీ కమిషనర్ వాణి తెలిపారు. శుక్రవారం పుణ్యక్షేత్రం పరిసరాల్లో సిబ్బందితో పర్యటించారు. దేవాలయం సమీపంలోని చిరు వ్యాపారులు తోపుడు బండ్లు, చిన్న చిన్న అంగళ్లు ఇష్టానుసారంగా ఉండడంతో వాటిని తొలగించారు. ఒక క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసుకోవాలని వ్యాపారులను ఆదేశించారు. మధ్యలో ఉన్న వాటిని తొలగించడంతో తూర్పు, ఉత్తర భాగంలో భక్తులకు ఉండడానికి విశాలమైన ప్రదేశంగా మారింది. తాగునీటి సౌకర్యం కోసం ఆర్‌ఓప్లాంట్ల ద్వారా నాణ్యమైన తాగునీటి చర్యలు చేపట్టామన్నారు. తాగునీటి సౌకర్యం కల్పించడానికి ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. దేవాలయం పరిసరాల్లో పరిశుభ్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి భక్తునికీ స్వామి వారి దర్శనంతో పాటు మౌలిక వసతులు కల్పించడానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. పర్యవేక్షకులు వెంకటేష్, ప్రధాన అర్చకుడు ఈరప్ప స్వామి, ఉప ప్రధాన అర్చకులు మహాదేవ స్వామి, ముఖ్య అర్చకులు శివన్న, నాగరాజు, అర్చకులు లోకరాజు పాల్గొన్నారు.

ఆదోని జిల్లా సాధనకు ఉద్యమం

- 20వ రోజు దీక్షలో ఆటో యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని జిల్లా సాధనకు ప్రజలంతా రోడ్డెక్కాల్సి వస్తుందని జిల్లా సాధన సమితి జెఎసి నాయకులు లలిత, రఘురామయ్య, కృష్ణమూర్తి గౌడ్, టి.వీరేష్, కుంకనూరు వీరేష్ తెలిపారు. ఆదోని జిల్లా సాధన సమితి జెఎసి ఆధ్వర్యంలో కోట్ల కూడలిలో తలపెట్టిన దీక్షలు శుక్రవారం 20వ రోజుకు చేరాయి. ఆటో యూనియన్ నాయకులు లాలప్ప, రాము, ఈరన్న, ముక్తార్, ఫరూక్, వీరేష్, పీటర్ దీక్షల్లో కూర్చున్నారు. ఆలూరు నియోజకవర్గంలోని జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు సంఘీభావం తెలిపారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ... పార్టీలకతీతంగా ప్రజలతో కలిసి ఆదోని జిల్లా చేయాలని ఆందోళన చేస్తున్నారన్నారు. ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలని సూచించారు. ఆలూరు, ఆదోని, పత్తికొండ, మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో ప్రజలు ఉద్యమాలు చేస్తున్నారన్నారు. ఇకనుంచి దీక్షలకు స్వస్తి చెప్పి రోడ్డుపైకి వచ్చే పరిస్థితి తెచ్చుకోవద్దని తెలిపారు. కేశం వెంకట్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, నారాయణ, దొరబాబు, షఫీవుల్లా, రాఘవేంద్ర రెడ్డి మద్దతు తెలిపారు.



మాట్లాడుతున్న నాయకులు

ముగింపు దశకు కొత్త బైపాస్ రోడ్డు పనులు

- నెరవేరిన సంవత్సరాల కల - రైల్వే బ్రిడ్జి పనులు సైతం పూర్తి - వాహనాల రాకపోకలు ప్రారంభం

ప్రజాశక్తి - ఆదోని

బైపాస్ రోడ్డు

ఆదోనిలో రోడ్లన్నీ వాహనాల రద్దీతో కిక్కిరిసిపోతున్నాయి. ఊరు చివరన రోడ్డు లేకపోవడంతో బయటకు వెళ్లాలంటే ప్రధాన రోడ్ల గుండా వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం ఎమ్మిగనూరు రోడ్డు నుంచి ఆస్పరి రోడ్డు.. ఆలూరు రోడ్డుకు కొత్తగా బైపాస్ రోడ్డు పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. ప్రస్తుతం రాకపోకలు సాగిస్తున్నారు. అధికారికంగా రోడ్డు ప్రారంభం కాక ముందే.. సౌకర్యవంతంగా ఉందని వాహనదారులు ఆ రోడ్డుపై వెళ్తున్నారు.

ఈ బైపాస్ రోడ్డుకు 2024 జనవరి 26న అప్పటి ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. బైపాస్ ప్రారంభంతో ఇకమీదట రాయచూర్, బళ్లారి వెళ్లాల్సిన వాహనాలు.. పత్తికొండ, గుత్తి, బెంగళూరు వెళ్లాల్సిన వాహనాలు ఆదోని పట్టణంలోకి ప్రవేశించే అవసరం ఉండదు. అవసరం లేని వాహనాలు కొత్త బైపాస్ నుంచి అటే వెళ్లిపోవచ్చు. అధికారికంగా ప్రారంభం కాకపోయినా రోడ్డు పనులు పూర్తి కావడంతో కొత్త బైపాస్‌పై వాహనాల రాకపోకలు సాగించేందుకు వాహన దారులు ఉత్సాహం చూపుతున్నారు. భారీ వాహనాలు పట్టణంలోకి వచ్చే అవకాశం లేదు. ఆదోనిలో ట్రాఫిక్ సమస్య తగ్గే అవకాశం ఉంది. ఈ బైపాస్ రోడ్డు ఎమ్మిగనూరు రోడ్డు హనుమాన్ విగ్రహం దగ్గర నుంచి ప్రారంభమై ధణాపురం రోడ్డులో ఉన్న సిరుగుప్ప టర్నింగ్ వద్ద ముగుస్తుంది. ఈ బైపాస్ రోడ్డు 7.3 కిలోమీటర్ల మేర ఉంటుంది. దీని ఖర్చు సుమారు రూ.240 కోట్లు. బైపాస్ ప్రారంభం ముందు ఎంతమంది బైపాస్‌ను అడ్డుకోవాలని ప్రయత్నించినా అప్పటి ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి వెనక్కి తగ్గకుండా బైపాస్ పనులను ముందుకు తీసుకెళ్లారని చెబుతున్నారు. సమర్థవంతమైన ఎంసిఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్‌కు సాయి ప్రసాద్ రెడ్డి పనులు అప్పజెప్పడంతో రెండేళ్లలోపు బైపాస్ పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చారు. బైపాస్ రోడ్డులో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయడంతో రాత్రిపూట కాంతులతో నూతన బైపాస్ రోడ్డు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రయాణం హుషారుగా సాగుతుంది. 2022వ సంవత్సరంలో బైపాస్‌కు సర్వే పూర్తి చేసిన అధికారులు 2023లో నిధులు మంజూరు కావడంతో 2024 జనవరి, 26న పనులను ప్రారంభించి రెండేళ్లలోపు పట్టణ ప్రజలకు బైపాస్ రోడ్డును అందించారు. ఎన్నో ఏళ్లుగా కలగా ఉన్న బైపాస్ రోడ్డు పూర్తి కావడంతో ఉపశమనం కలిగిందని పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నిర్వహణ సక్రమంగా ఉండాలి

- సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్

హైవే బైపాస్ పనులు పూర్తి కావడం వల్ల ప్రజలకు ట్రాఫిక్ సమస్య కొంతమేర తగ్గుతుంది. లైట్లు ఏర్పాటు చేయడంతో సౌకర్యంగా ఉంది. కాంట్రాక్టర్ రోడ్డుపై శ్రద్ధ చూపి మెయింటనెన్స్ కూడా సక్రమంగా నిర్వహించాలి. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలి. పోలీసులు కూడా గస్తీ నిర్వహించి అతివేగం కాకుండా పరిమిత వేగంతో వాహనాలు వెళ్లేలా చూడాలి. రోడ్డు సైడ్ మట్టి జారిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

ఒకేషనల్ పోటీల్లో నేమకల్లు బాలికల ప్రతిభ

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని నేమకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు జిల్లా ఒకేషనల్ కాంపిటేషన్‌లో మంచి ప్రతిభ కనబరిచారు. నేమకల్లు గ్రామానికి చెందిన బాలికలు పదో తరగతి చదువుతున్నారని ఉపాధ్యాయులు ఉషారాణి శుక్రవారం తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు పాఠశాలలో జరుగుతున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో ప్రశంసాపత్రాలను అందజేశారు. ప్రతిభ కనబరిచిన బాలికలు పదో తరగతికి చెందిన భార్గవి, స్నేహలత, హారిక, విజయలక్ష్మి ఉన్నారు. బాలికలకు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశంలో ప్రశంసా పత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

ఎస్ఎస్ ట్యాంకు పటిష్టతను కాపాడాలి

- సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పటిష్టతకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు కోరారు. శుక్రవారం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు మరమ్మతు పనులను సిపిఎం బృందం పరిశీలించింది. అక్కడే ఉన్న మున్సిపల్ డిఇలు చలపతి, రాజశేఖర్ రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, మండల కార్యదర్శి లింగన్న, పట్టణ కమిటీ సభ్యులు వెంకటేశులు, నాగరాజు, కృష్ణమూర్తి, వెంకటేష్, నాగరాజు మాట్లాడుతూ... తాగునీటి ఎద్దడి తలెత్తకుండా మున్సిపల్ అధికారులు జాగ్రత్తలు తీసుకుంటూ, రూ.1.50 కోట్లతో చేపడుతున్న మరమ్మతుల పనులు వృథా కాకుండా చూసుకోవాలని తెలిపారు. నీటి ఎద్దడి ముంచుకొస్తున్న తరుణంలో ఒకపక్క నీటి పంపింగ్, మరో పక్క కోట్లాది రూపాయలతో మరమ్మతులు జరుగుతున్నాయని చెప్పారు. గతంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో లక్షలాది రూపాయలు వృథా అయ్యాయని విమర్శించారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా తాత్కాలికంగా చేపడుతున్న పనులను పర్యవేక్షించాలని డిమాండ్ చేశారు. పట్టణ జనాభాకనుగుణంగా మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణం చేపట్టాలని కోరారు.

అధికారులతో మాట్లాడుతున్న నాయకులు

సమస్యలు పరిష్కరించాలి : హంస

ప్రజాశక్తి - ఆదోని

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బాబురాజు కోరారు. శుక్రవారం పట్టణంలోని మండగిరి కార్యాలయంలో హంసా (హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్) ఆదోని తాలూకా కార్యవర్గ సమావేశం హంస నిర్వహించారు. నాయకులు బాబు రాజు సమక్షంలో జరిగింది. కార్యదర్శి శ్రీరాములు, కోశాధికారి వాసుదేవ రెడ్డి, ప్రచార కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు విజయకృష్ణ, ఈరమ్మ పాల్గొన్నారు.

ఆరోగ్యవిద్యపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని పెద్దహరివాణం గ్రామంలోని ఎస్‌జిఎల్ హైస్కూల్ విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'ఆరోగ్య విద్య' గురించి అవగాహన కల్పించారు. ఎస్‌జిఎల్ హైస్కూల్ ఉపాధ్యాయులు రవి, పరమేష్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఇమ్రాన్ మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. హ్యాండ్ వాష్ గురించి వివరిస్తూ భోజనానికి ముందు, భోజనం తర్వాత చేతులను ఎలా శుభ్రం చేసుకోవాలో వివరించారు. ప్రస్తుత సీజన్‌లో దగ్గు, జలుబు ఎలా వ్యాపిస్తాయి, వాటి నివారణ పద్ధతులను వివరించారు. చిన్నపిల్లలు ఎక్కువగా మట్టిలో ఆడుకుంటారని, మట్టి ద్వారా శరీరంలోకి కొన్ని సూక్ష్మ క్రిములు ప్రవేశించి, ధనుర్వాతం వచ్చే అవకాశం ఉందని చెప్పారు. వాటి నివారణ పద్ధతులు వివరించారు. పిహెచ్‌సి సిబ్బంది మజీద్, ఉపాధ్యాయులు భవనమ్మ, బసప్ప, ఆశా కార్యకర్తలు రాజమ్మ, గిరిజమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న పిహెచ్‌సి డాక్టర్ ఇమ్రాన్

నీటి సమస్య పరిష్కారానికి కృషి

- టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి తెలిపారు. శుక్రవారం ఆస్పరిలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కందుకూరు రిజర్వాయర్ నుంచి మండలంలోని గ్రామాలకు తాగునీరు అందించాలని, వంద పడకల ఆస్పత్రిని, గ్రామాల్లో సిసి రోడ్లు వేయాలని సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు రంగస్వామి, రామాంజనేయులు కోరారు. అలాగే నాగనాథనహళ్లి స్కీమ్ ద్వారా ఆస్పరికి వచ్చే నీటిని ఆదోని మండలంలోని ఐదు గ్రామాలు అక్రమ కనెక్షన్లు వేసుకుని నీటిని వాడుకుంటున్నారని తెలిపారు. టిడిపి ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ... ఆలూరు బిజెపి, జనసేన ఇన్‌ఛార్జీలను కలుపుకొని ఆదోని ఎమ్మెల్యే, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆదోని మండలంలో అక్రమంగా తీసుకున్న కనెక్షన్లు తొలగించి, పందికోన రిజర్వ్ ద్వారా ఆస్పరి మండలానికి తాగు, సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆస్పరి రైతులు ఇటాని కంపెనీ ఏర్పాటు కోసం విలువైన భూములు ఇచ్చారని, భూములు ఇచ్చిన రైతుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని చెప్పి.. ఉద్యోగం కాదు కదా కంపెనీ నిర్మాణం పనులు కూడా చేపట్టలేదు. రైతుల భూములను రైతులకు ఇప్పించాలని ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతికి విన్నవించారు. అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యలను పరిష్కారమయ్యే దిశగా చూస్తానని తెలిపారు.

జ్యోతికి వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

సాగునీటి సమస్య పరిష్కరించండి

- గుండ్లకొండ దగ్గర స్లూయిస్ ఏర్పాటు చేయాలి
- వైకుంఠం జ్యోతికి సిపిఎం, ప్రజా సంఘాలు, సర్పంచులు విజ్ఞప్తి

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలో సాగునీటి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, ఈ ప్రాంత రైతులను ఆదుకునేందుకు కృషి చేయాలని సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, సర్పంచులు మహేశ్వర్ రెడ్డి, చిన్న రామప్ప కోరారు. శుక్రవారం ఆస్పరిలో జరిగిన గ్రీవెన్స్‌లో టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో అధికారికంగా ప్రభుత్వం 46 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని చెబుతున్నా పంట కాలువలు లేకపోవడంతో అనధికారికంగా రైతులు హంద్రీనీవా ప్రధాన కాలువల ద్వారా డీజిల్ మోటార్లు పెట్టుకుని సాగునీటి ద్వారా పంటలు సాగు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. నిర్దిష్టంగా పంట కాలువలకు సాగునీరు రావడం లేదని, దీని వలన రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. మండలంలో పంట కాలువల నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో తెర్నేకల్ – కరివేముల – కప్పట్రాళ్ల గ్రామాల మధ్యలో పెండింగ్‌లో ఉన్న ప్రధాన కాలువల పనులు పూర్తి చేయాలని కోరారు. గుండ్లకొండ వద్ద ప్రధాన హంద్రీనీవాకు స్లూయిజ్ ఏర్పాటు చేయడం ద్వారా గుండ్లకొండ, గుడిమిరాళ్ల, బేతపల్లి, బంటుపల్లి, చెల్లెల చలిమల, బండపల్లి, కోటకొండ, మాచాపురం గ్రామాలకు సాగు, తాగునీరు అందుతుందని తెలిపారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు అశోక్, సూరి, యూసుఫ్ బాషా, మార్కండేయులు, పాండురంగడు, రైతులు, నాయకులు శేషగౌడ్, తెలుగు వీరన్న, కాశీమన్న, రంగప్ప, రాజ శేఖర్ పాల్గొన్నారు.

జ్యోతికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు, సర్పంచులు

కూటమితోనే ప్రభుత్వ విద్య బలోపేతం

- ఎమ్మెల్యే బీవీ - ఘనంగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం

ఎమ్మిగనూరులో విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే బీవీ

మంత్రాలయంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

కూటమి ప్రభుత్వంతోనే ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మిగనూరులోని ప్రభుత్వ బాలిక జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బీవీ పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమైందని, వారు బాధ్యతగా ఉన్నప్పుడే పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని చదువుల కోసమే వినియోగించాలని, దారి మళ్లించే విషయాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. అనంతరం చదువులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు, ఎన్‌సిసి సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందనలు తెలిపారు. రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఎమ్మిగనూరుకు రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే బీవీ విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. తర్వాత పాఠశాల మౌలిక సదుపాయాలు, క్రీడా సౌకర్యాలు, ఇతర అవసరాలపై ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. **మంత్రాలయం :** జాతీయ స్థాయి క్రీడలకు ఇద్దరు విద్యార్థినులు ఎంపిక కావడం నియోజకవర్గానికే గర్వకారణమని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ఎప్పుడూ కట్టుబడి ఉంటామని తెలిపారు. గతంలో పాఠశాల స్థల సమస్య పరిష్కారానికి పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థులతో మాట్లాడినట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో నాడు–నేడు నిధులతో పాఠశాలను నిర్మించామని, నిర్మాణంలో ఉన్న భవనాలను నేటి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని కోరారు. జాతీయ స్థాయిలో క్రీడలకు ఎంపికైన విద్యార్థినులు అఖిల, రూబికను శాలువా వేసి సన్మానించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి అనురాధ, ఎంఇఒ మొహినుద్దీన్, వైసిపి మండల అధ్యక్షులు జి.భీమారెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, ఉప సర్పంచి హోటల్ పరమేష్ స్వామి, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఎంపిటిసి వెంకటేష్, నాయకులు గోర్కల్ కృష్ణస్వామి, శివప్ప, కురువ మల్లికార్జున, జనార్దన్ రెడ్డి, వడ్డే నారాయణ, వీరారెడ్డి, గుడేకల్లు మారెప్ప, పాఠశాల ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు విఠోభరావు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయులు రవీంద్ర, నరసింహ రాజు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మాధవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సమావేశానికి మంచాల సొసైటీ ఛైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు ప్రదర్శించిన మోడల్స్, సృజనాత్మక ఆలోచనలు, సైన్స్ ప్రాజెక్టులు, పర్యావరణంపై అవగాహన కల్పించే పనులు చూసి ఆయన విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. **ఆస్పరి** కెజిబివిలో పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపల్ చారు స్మైలీ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి, ఎంపిడిఒ గీతా వాణి, ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ వెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మన్ రత్నమ్మ, సిఐ గంగాధర్, ఎంఇఒ రాజేంద్రప్రసాద్, తిరుమలరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆస్పరి మండలం నుంచి వలసలు వెళుతుంటారని, చదువులు మాన్పించి తల్లిదండ్రులు వలస తీసుకెళ్లడం వల్ల విద్యార్థులు భవిష్యత్తులో తీవ్రంగా నష్టపోతారని సూచించారు. ప్రభుత్వం స్పందించి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా హాస్టల్‌ను కూడా ఏర్పాటు చేసిందని తెలిపారు. కెజిబివిలో నీటి సమస్య ఉందని, పాఠశాల వద్ద బస్సులు ఆపడం లేదని సిబ్బంది ఆమె దృష్టికి తెచ్చారు. ఆమె స్పందిస్తూ... ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో మాట్లాడి పాఠశాలకు నీటి సమస్య లేకుండా చూస్తానని, ఆదోని డిపో మేనేజర్‌తో మాట్లాడి బస్సులు ఆపేలా, పాఠశాల సమీపంలో మినీ బస్టాప్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ముందుగా విద్యార్థులు ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతికి శాలువా, పూలమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. సొసైటీ మాజీ డైరెక్టర్ కృష్ణ, ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుదర్శన్, సొసైటీ డైరెక్టర్లు సంజప్ప, మల్లికార్జున, టిడిపి మండల కార్యదర్శి శేషాద్రి నాయుడు, మండల మాజీ కన్వీనర్లు తిమ్మన్న, శ్రీవాస్ గౌడ్, జనసేన మండల కన్వీనర్ అరవింద్, నాయకులు నర్సిరెడ్డి, మల్లికార్జున రెడ్డి, రవి రెడ్డి, ప్రకాష్, మహానంది, చిట్టి, రఘు, రాజు, శ్రీనివాసులు, కృష్ణ పాల్గొన్నారు. **కోసిగి** బాలికల ఉన్నత పాఠశాలలో టిడిపి ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిమళ దేవి, టిడిపి మండల కన్వీనర్ పల్లెపాడు రామిరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, మాజీ జడ్‌పిటిసిలు జక్కనిగేని వెంకటేష్, జ్ఞానేష్, వక్రాని వెంకటేష్, హోళగుంద కోసిగయ్య, పోతుల వీరారెడ్డి, ఉప్పలపాటి అర్జున్ పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** మండలం దొడ్డనకేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి, స్కూల్ కమిటీ ఛైర్మన్ కె.ఈరన్న ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కురువ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మధు, సిఆర్‌పి మల్లికార్జున, సర్పంచి పార్వతమ్మ పాల్గొన్నారు. **ఆదోని** ఆర్ఆర్ లేబర్ కాలనీలోని పురపాలక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె.రవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర రజక కార్పొరేషన్ ఛైర్మన్ సి.సావిత్రి, మున్సిపల్ కమిషనర్ నాసిర్ హాజరయ్యారు. అనంతరం ముఖ్య అతిథులకు సన్మానం చేశారు. వేద వ్యాసచార్ నాగరాజు, పేరెంట్స్ కమిటీ వైస్ ఛైర్మన్ మల్లికార్జున, ఉపాధ్యాయులు జి.వీరచంద్ర యాదవ్, గిడ్డా రెడ్డి, శ్రీనివాసులు, శ్రీరాములు, నిర్మల, మహేశ్వరి, చక్రపాణి, బ్రహ్మానంద రెడ్డి, రామాంజి, భార్గవి, తులసి, రామాంజి, శివ పాల్గొన్నారు. **నందవం** కెజిబివిలో ప్రిన్సిపల్ శైలజ ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులు, విద్యార్థుల తల్లిదండ్రులకు కెజిబివి బృందం ఘనంగా ఆహ్వానం పలికింది. ప్రిన్సిపల్ శైలజ, తహశీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపిడిఒ సందీప్, హెడ్ కానిస్టేబుల్ కోదండరామిరెడ్డి పాల్గొన్నారు. **చిప్పగిరి** కెజిబివి పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ సౌజన్య ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎంపిడిఒ అల్లాబకాష్, ఎస్ఐ సతీష్ కుమార్, సొసైటీ ఛైర్మన్ కొండ రామాంజనేయులు, చిప్పగిరి సర్పంచి దాసరి గోవిందరాజులు, టిడిపి కన్వీనర్, సర్పంచి పురుషోత్తం, జనసేన మండలాధ్యక్షులు చిరంజీవి, ఎంఇఒ సావిత్రమ్మ, డిప్యూటీ ఎంపిడిఒ శ్రీనివాస రెడ్డి, కెజిబివి ప్రిన్సిపల్ సౌజన్య, వైకుంఠం వెంకటేష్, జనార్ధన స్వామి, క్లస్టర్ ప్రభాకర్, భోగేష్, తిమ్మప్ప, వీరాంజనేయులు, కెజిబివి సిబ్బంది పాల్గొన్నారు. **హోళగుంద** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కెజిబివి, జూనియర్ కళాశాలలో, రాజా నగర్ ఎంపిపి పాఠశాల, ఎంపిపి కన్నడ పాఠశాల, ఎస్‌డబ్ల్యు పాఠశాల, డిపిఎపి పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కబీర్ సాబ్, ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు యూసుఫ్, మాజీ సర్పంచి రాజా పంపన్న గౌడ్, కూటమి నాయకులు మిక్కిలినేని శ్రీనివాసులు, విద్యాకమిటీ ఛైర్మన్ ద్వారకనాథ్ ఆచారి, టిడిపి కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, ఎంపిడిఒ విజయ లలిత, డిప్యూటీ తహశీల్దార్ ముకుందరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శోభారాణి, కూటమి నాయకులు ప్రసాద్, చిదానంద, జనసేన అశోక్, వరాల వీరేష్, పంపాపతి, ఎర్రిస్వామి, దిడ్డి వెంకటేష్, కాకి సీతప్ప, ఆదామ్, మోయిన్, దుర్గా ప్రసాద్, వలీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కూటమి నాయకులు హుస్సేన్ పీరా, సులేమాన్, హుస్సేన్ సాబ్ పాల్గొన్నారు. **కౌతాళం**లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, సహకార సంఘం అధ్యక్షులు వెంకటపతి రాజు, పట్టణ అధ్యక్షులు రాజా నందు, ఎంఈఓ శోభారాణి పాల్గొన్నారు.

కోసిగిలో పాల్గొన్న రాఘవేంద్రరెడ్డి

దేవనకొండలో బొజ్జమ్మ

హోళగుంద...

ఆస్పరిలో జ్యోతి

ఆదోని

ఆదోని

కౌతాళం

జనరల్ నోటీస్

కర్నూలు జిల్లా, కర్నూలు గ్రామం, కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ 76వ వార్డు నిర్మల్ నగర్ ప్రజలకు తెలియజేయడమేమనగా మా కక్షిదారు డైన జి.పరమేష్ తండ్రి జి.రామదాస్ ఇంటి నెం.9-303 పింజరి వీధి, కర్నూలు గారికి తెలియజేయడ మేమనగా (1) 19/6/2001 (2) 21/9/2024వ తేదీన కాశన్న తండ్రి బీజన్న ఇంటి నెం. 77-40-11-7 యం.ఎస్ లక్ష్మీ నగర్, కల్లూరు, కర్నూలు జిల్లా మా కక్షిదారు పేరున అతని తండ్రి జి.రామదాసు పేరు వ్రాయించి ఇచ్చిన షెడ్యూలు దాఖల ఆస్తి పైన ఒప్పుదల ఖరార్లు, సృష్టించినవని ఈ దస్తావేజులకు మా కక్షిదారునకు ఎటువంటి సంబంధం లేదు. షెడ్యూల్లో కనపరిచిన ఆస్తిని ఎవరైనా కొన్నను మరియు ఏదైనా అన్యక్రాంతం చేసిన మా కక్షిదారునకు ఎటువంటి సంబంధం లేదు. (1) షెడ్యులు : Sy.No.305/1 పైకి 76/111 నెంబరు పూర్తి గోడౌను నందు ఉన్న ఉత్తర దిశ గోడౌను తీసినప్పుడు నీకు నేను 2 అడుగుల స్థలం తేది 19/6/2021 రామదాసు తండ్రి గాండ్ల రామయ్య
(2) షెడ్యూలు:- Sy.No. 305/1 LP No.210/87 ప్లాట్ పైకి 54,55,56 గల ప్లాటు స్థలం తూర్పు: కాలువ పడమర: రోడ్డు ప్లాన్‌కు సంబంధించినది. ఉత్తరం:'0' దక్షిణం : 33 అడుగుల రోడ్డు తేదీ: 21/9/2024

P.BHARATHI,
RAM KONKA
Advocate, Kurnool.

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కోర్టు కర్నూలు

A.S.No.27 OF 2022

కోర్టు వారి ఉత్తర్వు / సూచనల మేరకు

T. రాజేష్. ...అప్పెలైంట్

Vs.

1.S. హనీఫ్ died by his LRs
2.బీ.బీ మరియు ఇతరులు. ...రెస్పాండెంట్లు

Notice to the Respondent No.5

బి.ఆశ తండ్రి: లేట్ S. హనీఫ్, భర్త: నజీర్
వృత్తి: ప్రభుత్వ టీచర్.
నివాసం, గోనెగండ్ల గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా.

పై అర్జీదారులు అయిన T.రాజేష్, మీ తండ్రి గారు నుండి రావాల్సిన బాకీ ని రాబట్టుకోనుటకు వేసిన O.S.No.68/2018, కేసు లో వచ్చిన తీర్పుపై, పైన తెలిపిన అప్పీలు సూట్ దాఖలు పరచి యున్నారు. అప్పీలు సూట్ పెండింగ్ సమయం లో మీ తండ్రి గారు మరణించి నందున, నీవు ఆయన వారసురాలు అయినందున, నిన్ను Respondent No.5 గా పై అప్పీలు సూట్ లో కనబరచడం జరిగింది.

పై కోర్టు వారు పై కేసు లో Respondent No.5 అయిన నీకు ఎన్నిసార్లు నోటీసు పంపినను నీవు తీసుకోనందువల్ల, పై కోర్టు వారు పై కేసును 17-12-2025 న నీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. అందువలన, తేది 17-12-2025 నాడు ఉదయం గం. 10.30ని.లకు గౌరవనీయులైన పై కోర్టు వారి ఎదుట హాజరై ని అభ్యంతరములు స్వయంగా కానీ లేదా ని తరపు న్యాయవాదుల ద్వారా కాని తెలియజేసుకోనగలరు. లేనిచో ని పరోక్షమున కేసు తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు.

వాయిదా తేదీ : 17-12-2025

సి.సి.వి.రంగ రెడ్డి,
న్యాయవాది,
కర్నూలు.

మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్, హంద్రీనీవా ఎస్ఇలు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఎ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో తాగునీటి అంశంపై శుక్రవారం జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఏమైనా మరమ్మతులు ఉంటే, ఇప్పుడే పూర్తి చేస్తే వేసవిలో నీటి సమస్య ఉండదన్నారు. ఆ మేరకు అధికారులందరూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చేతి పంపులు, పైప్ లైన్ ల మరమ్మతులు, బోర్ల డీపెనింగ్, విద్యుత్ సరఫరా, తదితర నీటి పథకాల మరమ్మతులు ఏమైనా ఉంటే డిసెంబర్ 20లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిగా నింపాలని ఇరిగేషన్ ఎస్ఇని ఆదేశించారు. గ్రామపంచాయతీలో నీటి పథకాలకు సంబంధించి చిన్న చిన్న మరమ్మతులు ఉంటే పంచాయతీ నిధుల నుండి చేయించాలని డిపిఓను ఆదేశించారు.. ఎక్కువ నిధులు అవసరమైన వాటికి, ఎస్టిమేట్స్‌తో తనకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కర్నూలు కార్పొరేషన్, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపాలిటీల్లో కూడా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో నీరు నింపడం, పైప్‌లైన్ లీకేజీలు, బోర్లు, ఇతర మరమ్మతుల పనులను చేయించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాలు, ఇతర నీటి సరఫరాకు సంబంధించిన మరమ్మతు లను డిపిఓతో సమన్వయం చేసుకుని, ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ముందుగానే జాగ్రత్త పడాలని గ్రామీణ నీటి సరఫరా ఎస్ఇని ఆదేశించారు. ఇరిగేషన్ ఎస్ఇ బాలచంద్రారెడ్డి, హంద్రీనీవా ఎస్ఇ పాండురంగయ్య, డిపిఓ భాస్కర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మనోహర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి

కర్నూలు ట్రాఫిక్ సిఐ ఎస్.మన్సూరుద్దీన్

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని కర్నూలు ట్రాఫిక్ సిఐ ఎస్.మన్సూరుద్దీన్ అన్నారు. శుక్రవారం కర్నూలు నగరంలోని సి క్యాంపు ట్రాఫిక్ పోలీస్ కార్యాలయం వద్ద స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెట్ ను ధరించాలని కౌన్సిలింగ్ నిర్వహించారు. ధరించని వారికి వెంటనే వాహనదారులతో హెల్మెట్‌ను కొనిపించి ధరించి రూ.185 జరిమానా విధించి పంపారు. కొందరికి రూ.1035 ఫైన్ విధించి అక్కడికక్కడే చలానాను కట్టించుకున్నామన్నారు. ఈ డ్రైవ్‌ను ఎస్‌పి ఆదేశాల మేరకు, కర్నూల్ డిఎస్‌పి జై బాబు ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ డ్రైవ్‌లో ఆర్ఎస్ఐ రమేష్, ఎస్ఐ హుస్సేన్‌బాష, ట్రాఫిక్ మొబైల్ కానిస్టేబుల్స్ కనక ప్రసాద్ ప్రసాద్‌సింగ్, గిరిబాబు పాల్గొన్నారు.

14 నుంచి ఇంధన పరిరక్షణపై పోటీలు

-ప్రభుత్వస్కూళ్ల 9,10తరగతులవిద్యార్థులు అర్హులు
-పేర్ల నమోదుకు వాట్సాప్ నంబర్లు
-ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎపిఎస్‌పిడిసిఎల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇంధన పరిరక్షణ ఆవశ్యకతపై వివిధ పోటీలను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంస్థ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, నెల్లూరు, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల 9,10వతరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14న ఇంధన పరిరక్షణ అంశంపై వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద హోర్డింగులు ఏర్పాటు, కరపత్రాల పంపిణీ, 14-15వ తేదీల్లో తిరుపతిలో సైన్స్ ఎగ్జిబిషన్‌లో స్టాల్స్‌ఏర్పాటు, 15నపాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, వినియోగదారులు, విద్యుత్ సంస్థ అధికారులు, సిబ్బందితో ర్యాలీ నిర్వహణ, 16న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 9, 10వతరగతుల విద్యార్థులకు ఇంధన పరిరక్షణ-ఆవశ్యకత అంశంపై క్విజ్, వక్తృత్వపు పోటీల నిర్వహణ, 17న ఆధునిక సాంకేతికతతో స్మార్ట్ వీధిదీపాల నిర్వహణ, నీటి సరఫరా వ్యవస్థ అంశాలపై అవగాహన కల్పించేందుకు కళాశాలల విద్యార్థులకు వర్క్‌షాప్స్ నిర్వహణ, 18న స్వయం సహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జి), రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులకు, మహిళలకు వర్క్ షాప్/వెబినార్ ద్వారా స్టార్ రేటెడ్ విద్యుత్ ఉపకరణాలు, వాటి ఉపయోగాలపై అవగాహన, 19వ తేదీన గ్రామీణ వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు, ఆక్వా రైతులకు ఇంధన పరిరక్షణ, విద్యుత్, నీరు, ఇతర వనరుల సమర్థవంత వినియోగం, వ్యవసాయ పంపుసెట్ల నిర్వహణ అంశాలపై కళాజాతాలు, రైతు సంఘాలు, జన విజ్ఞాన వేదికల సహకారంతో అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తామని వివరించారు. ఇంధన పరిరక్షణ వారోత్సవాల సందర్భంగా తొలుత సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో డివిజనల్, సర్కిల్ స్థాయిల్లో నిర్వహించే క్విజ్, వక్తృత్వపు పోటీల్లో పాల్గొని, గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 16న తిరుపతి నుంచి ఆన్‌లైన్ ద్వారా ఫైనల్ రౌండ్ పోటీలను నిర్వహించి విజేతలకు ఈనెల 20న బహుమతుల ప్రదాన చేస్తామన్నారు.

వాట్సాప్ ద్వారా పేర్ల నమోదు: ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వతరగతి చదువుతున్న విద్యార్థులు సైన్స్‌ఎగ్జిబిషన్‌లో ఇంధన పరిరక్షణ-ఆవశ్యకత అంశంపై స్టాల్స్ ఏర్పాటు పోటీల్లో పాల్గొనేందుకు వీలుగా తమ పేరు, చిరునామా, మొబైల్ నంబరు, ఈ-మెయిల్ తదితర వివరాలను వాట్సాప్ నంబరు: 87124 80430 ద్వారా డిసెంబరు 10వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగానూ, అదే అంశంపై సృజనాత్మక ఆలోచనలతో తెలుగు లేదా ఇంగ్లీష్ భాషల్లో 2 నిమిషాల నిడివిగల షార్ట్ వీడియోస్‌ను వాట్సాప్ నంబరు: 87124 80431 ద్వారా డిసెంబరు 16వతేదీ సాయంత్రం 5గంటల్లోగా పంపించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

మెడికవర్‌లో 3వ కిడ్నీమార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు మెడికవర్ హాస్పిటల్స్‌లో మరో **3వ కిడ్నీమార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతమైంది.** వరుసగా మూడో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సను ఆరోగ్యశ్రీ ద్వారా నిపుణులైన వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసింది. రెండు మూత్రపిండాలు పనితీరు కోల్పోయి తీవ్ర పరిస్థితిలో ఉన్న పేషెంట్ రమేష్‌కు, ఆయన తల్లి గోవిందమ్మ దాతగా ముందుకు వచ్చారు. ఈ శస్త్రచికిత్సను డాక్టర్ అబ్దుల్ సమద్ (యూరాలజిస్ట్), డాక్టర్ సిద్ధార్థ్ హెరూర్ (నెఫ్రాలజిస్ట్), అనస్తీషియా విభాగ నిపుణులు కలిసి సమన్వయంతో నిర్వహించారు. డాక్టర్ అబ్దుల్ సమద్ మాట్లాడుతూ - 'శస్త్రచికిత్స సాఫల్యానికి టీమ్ వర్క్ అత్యంత ముఖ్యం. మా యూరాలజీ, నెఫ్రాలజీ, అనస్తీషియా బృందాల సమన్వయం వల్ల ఈ మార్పిడి సజావుగా పూర్తయిందని చెప్పారు. డాక్టర్ సిద్ధార్థ్ హెరూర్ మాట్లాడుతూ - రమేష్ పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ సమయానికి చేసిన కిడ్నీ మార్పిడి ఆయనకు కొత్త జీవితం ఇచ్చింది. దాతగా ముందుకు వచ్చిన ఆయన తల్లి గోవిందమ్మ నిస్వార్థ సేవ నిజంగా అభినందనీయమన్నారు. క్లస్టర్ హెడ్ మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ - ఎన్‌టిఆర్‌వైద్య సేవ (ఆరోగ్య శ్రీ) ద్వారా మూడవ విజయవంతమైన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌తో మెడికవర్ హాస్పిటల్స్ కర్నూలు మరో మైలురాయిని చేరుకుంది. అత్యున్నత వైద్య సేవలను అందించడంలో మా నిబద్ధత కొనసాగుతుందని పేర్కొన్నారు.

లేబర్ కోడ్‌ను వెంటనే రద్దు చేయాలి

ప్రజాశక్తి- మద్దికేర

కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ ను వెంటనే రద్దు చేయాలని మద్దికేర మండల సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ గుడాల నాయక్ వినతిపత్రం అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి బిల్లెకంటి రాముడు సిపిఎం మండల కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ కేంద్రం కార్మికుల నడ్డి విరిచే విధంగా నూతనంగా 2019 లో తీసుకొచ్చిన లేబర్ కోడ్ వల్ల కార్మిక వర్గం చాలా నష్టపోతారని తెలియజేశారు. దీనివల్ల ఫ్యాక్టరీలో ఉద్యోగం చేసినటువంటి కార్మికులు హమాలీలు వాళ్ళ హక్కులను కోల్పోతున్నారని కచ్చితంగా వెంటనే ఈ కోడ్ ను రద్దు చేయాలని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఆలోచన నిరంకుశ పాలన విధానాల్లో ఒకటిని స్వతంత్రం రాకముందు నుంచి కార్మికుల హక్కుల కోసం కార్మిక వర్గమంతా ఏకమై వాళ్ల హక్కులను పొందడం కోసం కోడ్ ను ఏర్పాటు చేశారన్నారు. అలాంటి కోడ్ ను కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో పార్లమెంట్లో చర్చించకుండా , రాష్ట్రపతి ఆమోదం కూడా రెండు రోజుల్లోనే ఎలా జరిగిందని ఇలాంటి కోడ్ ను రద్దు చేయడం వల్ల కార్మిక వర్గానికి నష్టం చేసి పెత్తందారులకు పట్టం కట్టడానికే అని వెంటనే ఈ కోడ్ కు రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ కార్మికులు జయరాముడు, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సెట్కూరు సిఇఒ డాక్టర్ కె. వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం కర్నూలు నగరంలోని స్థానిక కట్టమంచి రామలింగారెడ్డి మున్సిపల్ స్మారక పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా సెట్కూరు సిఇఒ సిఒ డాక్టర్ కె. వేణుగోపాల్ , డిఎస్‌పి మహబూబ్ బాషాతో పాటు కర్నూలు తహసిల్దార్ రవికుమార్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ మనోజ్ కార్పొరేటర్ మునెమ్మ విద్యా కమిటీ చైర్మన్ డి.కుమార్ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పాఠశాలల్లో ఉత్తమ బోధన పద్ధతులను పాటించాలని ఉపాధ్యాయులను వారు కోరారు.

కోటి సంతకాల కార్యక్రమంలో కాటసాని రాంభూపాల్‌రెడ్డి

సాయి కృష్ణ డిగ్రీ కళాశాలలో కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు శ్రీ సాయి కృష్ణ డిగ్రీ కళాశాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రారంభించారు. కల్లూరు అర్బన్ 21వ వార్డు దిన్నెదేవరపాడు రోడ్డులో ఉన్న శ్రీ సాయి కృష్ణ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలని కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి, కళాశాల విద్యార్థులతో సంతకాల సేకరణలో పాల్గొని, వైసిపి సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. శామ్యూల్ పాల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశంలో వందరోజుల ప్రణాళిక అమలుపై ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ మెగా పేరెంట్ టీచర్స్ మీటింగుల్లో పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి దోహదపడేలా చర్చ నిర్వహించామన్నారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలిపారు.

ఎస్సీ,ఎస్టీ కేసులు త్వరగా పరిష్కారం

జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎస్సీ ఎస్టీ కేసులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ఎ. సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజల అర్జీల పరిష్కారానికి సంబంధించి రికార్డు కచ్చితంగా నిర్వహించాలన్నారు. ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ఫీడ్‌బ్యాక్ పరిశీలించినప్పుడు సంతృప్తి స్థాయి తక్కువగా ఉన్నట్టు గుర్తించామన్నారు. సంతృప్తి స్థాయి పెరిగే విధంగా రెవెన్యూ అధికారులు పని చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మ్యుటేషన్ నోటీసులు రైతులకు ఇవ్వకపోవడం, డబ్బు అడిగారనే విషయంపై విఆర్ఒలు, విలేజ్ సర్వేయర్లపై వచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి దర్యాప్తు చేసి, వాస్తవమైతే కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. డాటెడ్ ల్యాండ్స్ వివరాలపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. మ్యుటేషన్ అర్జీలు గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. 22ఎకు సంబంధించి నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఒ వెంకట నారాయణమ్మ పాల్గొన్నారు.

ఒఆర్ఆర్ నిర్మాణ ప్రాంతం పరిశీలన

ట్రాఫిక్ రద్దీ నివారణకు దీర్ఘకాల ప్రణాళిక

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగర శివార్లలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదిత మార్గాలను నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ శుక్రవారం పరిశీలించారు. నగర ప్రగతి, అభివృద్ధికి ఒఆర్ఆర్ కీలక పాత్ర పోషిస్తుందని కమిషనర్ పేర్కొన్నారు. ప్రతిపాదనల ప్రకారం లక్ష్మీపురం బస్టాప్ నుండి కోడుమూరు రోడ్డు, పెద్దపాడు సమీపం వరకు 200 అడుగుల వెడల్పుతో 7.2 కిలోమీటర్ల మేర, అలాగే పెద్దపాడు సమీపంలోని కోడుమూరురోడ్డు నుండి హైదరాబాద్ రహదారి ఎన్‌హెచ్-44 వద్ద మునగాలపాడు రోడ్డు వరకు 9.9 కిలోమీటర్ల మేర ఒఆర్ఆర్ అనుసంధానం చేయనున్నట్లు వివరించారు. కమిషనర్ మాట్లాడుతూ.. సూరత్ హైవే మీదుగా వాహనాలు రాకుండా కోడుమూరు రోడ్డు మార్గాన్ని ఉపయోగించేలా ప్రణాళిక రూపొందించామన్నారు. నగర భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ మార్గం అత్యంత అనువుగా ఉంటుందని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి ఎస్ఇ మహేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ సిపి బి.వెంకటరమణ, ఎంఇ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్‌బాష, డిఇఇ గిరిరాజ్, ఎఇ జనార్ధన్, బి.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఒకేషనల్ కాలేజీలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ :

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాలలో మార్పులు తెస్తారని, అన్నింటిని జాగ్రత్తగా పరిశీలించాలని పెరుగు పుషోత్తం రెడ్డి సూచించారు. ర్నూలు నగరంలోని బి-క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి నిరుపేద విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ అందజేస్తామని పేర్కొన్నారు. వార్డు ఇంచార్జ్ నాయకులువెంకట రెడ్డి, ప్రభాకర్ యాదవ్, రిటైర్డ్ ప్రిన్సిపల్ కొట్టె చెన్నయ్య, రిటైర్డ్ కామర్స్ జూనియర్ లెక్చరర్ బివి. మాధవరావు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి అంతర్ కళాశాల టోర్నమెంట్

కర్నూలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నుండి అంతర్ కళాశాలల టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ఇందిరా శాంతి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. క్రికెట్ , ఫుట్‌బాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

90 శాతం మార్కులు దాటితే ప్రోత్సాహక బహుమతులు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మాట్లాడుతున్న శ్రీరాములు వేదికపై పార్వతమ్మ

పదవ తరగతి చదివే విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి సబ్జెక్టులో 90శాతం మార్కులు తెచ్చుకున్న వారికి ప్రత్యేకమైన ప్రోత్సాహక బహుమతులు ఇస్తామని విశ్వబ్రాహ్మణ అభివృద్ధి సంక్షేమ కార్పోరేషన్ రాష్ట్ర చైర్ పర్సన్ పార్వతమ్మ తెలిపారు. 41 వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో , మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన తల్లితండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం, బడి పిలుపు వికసిత ఆంధ్రకు మలుపు. అను కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు మంచి సూచనలు ఇచ్చారు. విద్యార్థుల తల్లితండ్రులకు పిల్లలను బాగా చదివించాలని ముఖ్యంగా అమ్మాయిల చదువు మధ్యలో ఆపకుండా చదివించాలని అబ్బాయిలకన్నా అమ్మాయిలు ఏ విషయంలో తక్కువ కాదన్నారు. నేడు అమ్మాయిలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. అబ్బాయిలు, అమ్మాయిలు అనే వివక్ష లేకుండా చదివించాలని 10వ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు ప్రతి సబ్జెక్టులో 90శాతం మార్కులు తెచ్చుకున్న వారికి ప్రత్యేకమైన బహుమతులు ఇస్తామని చైర్ పర్సన్ తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు స్కూల్ ఆవరణంలో ప్రహరీ గోడ లేనందున విద్యార్థులు కొంత ఇబ్బందులకు గురి అవుతున్నారని అసంపూర్తిగా ఉన్న కొన్ని రూముల ఉన్నాయి అని వాటిని త్వరలో పూర్తి చెయ్యాలని కోరారు. చైర్ పర్సన్ ప్రహరీ గోడ గురించి అసంపూర్తిగా ఉన్న రూముల గురించి ప్రభుత్వం దృష్టికి , ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి త్వరలో పరిష్కరి స్తామని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులతో , తల్లితండులు, విద్యార్థులతో పాటు కలిసి మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. మెట్రాలజీ డిపార్ట్మెంట్ వీకర్ సెక్షన్ కాలనీ పాఠశాల అబ్జర్వర్ శ్రీరాములు, ప్రధానోపాధ్యాయులు అరుణ, మ్యాథ్స్ టీచర్ రామచంద్రుడు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ సోమలింగా రెడ్డి పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్

ప్రజాశక్తి-కోడుమూరు

తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేశారని తహశీల్దార్ నాగరాజ్ అన్నారు. ఎపి మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆహ్లాదకరమైన వాతావరణంలో తల్లిదండ్రులకు పాటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ప్రిన్సిపల్ ఆశాజ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందించారు. తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ ఎంచుకున్న రంగంలో విజయం సాధించేందుకు కృషి పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. విజయం సాధించేవరకు కృషి పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులలో పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య వనరులను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. కోడుమూరు మండల టిడిపి కన్వీనర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి తల్లిదండ్రుల ఆత్మీయ కలక ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మండలంలోని వెంకటగిరి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు రూ.పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆమడగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్ మాస్టర్ అనంతయ్య అధ్యక్షతన పేరెంటు టీచర్ మీటింగు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఆర్ఐ అశోక్‌కుమార్, రవీంద్రగౌడ్, బలరాం, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ విలియం ఆర్థర్ స్టాంటన్ దొర జయంతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో డాక్టర్‌విలియం అర్థర్ స్టాంటన్ దొర 159వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలోని కోల్స్ కాలేజ్ ఆవరణంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈవైద్య శిబిరంలో బీపీ, షుగర్, ఇసిజి, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు జి.రవికుమార్ మాట్లాడుతూ స్టాంటన్ దొర కర్నూలుకు ఎంతో సేవ చేశారని తెలిపారు. కర్నూలు నగరంలో కోల్స్, ఎస్‌టిబిసి , రాక్‌వుడ్, ఇసిఎం విద్యా సంస్థలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండే విధంగా స్టాంటన్ దొరకషి చేశారన్నారు. విద్యాసంస్థలతో పాటు ప్రార్థన మందిరాలు ఏర్పాటు చేశారన్నారు. కోల్స్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి, పిల్లలకు బిస్కెట్లు పండ్లు పంపిణీ చేశారు. కర్నూలు అభివృద్ధికి కషి చేసిన స్టాంటన్ దొర విగ్రహాన్ని కర్నూలు లో ఏర్పాటు చేయాలని రవికుమార్ మంత్రి టిజి.భరత్ ను కోరారు.పాస్టర్ జి.రవికుమార్,టి.మద్దిలేటి, కె.యేసన్న, బి. జయకుమార్ స్టాండింగ్ కమిటీ సిసిచర్చ్ ఆర్‌పి.రాజారావు, కోల్స్ కాలేజ్ హెడ్మాస్టర్, కోల్స్ కళాశాల ప్రిన్సిపల్ నెహెమ్యా, ఎస్సీ ఎస్టీ మెంబర్ భాస్కరరావు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధికి కృషి

టిడిపి మండల అధ్యక్షుడు నాగిరెడ్డి

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

విద్యారంగా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని టిడిపి మండల అధ్యక్షుడు నాగిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఓర్వకల్లు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, ఎంపిపి తిప్పన్న,. జడ్పిటిసి రంగనాథ్ గౌడ్, ఎంపిడిఒ, ఎంఇఒలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో మెరుగైన విద్యార్థులు అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు.

మాట్లాడుతున్న టిడిపి మండల అధ్యక్షుడు నాగిరెడ్డి

సమావేశంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం అవసరం

-రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

విద్యార్థుల భవిష్యత్తు విషయంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్య సమన్వయం ఎంతో అవసరమని రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ సూరి మన్సూర్‌అలీఖాన్ అన్నారు. 'పేరెంట్ టీచర్స్ మీటింగ్ 3.0' కార్యక్రమాలను ఉర్దూ ప్రీ మెట్రిక్ స్కూల్, శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు నగరపాలక ఉన్నత పాఠశాలలో, వన్‌టౌన్ ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల(ఉర్దూ)లో విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా నిర్వహించారు. సూరి మన్సూర్ అలీ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థుల చదువు, ప్రగతి కార్డులు, మెరుగుపడాల్సిన అంశాల గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన ఈ కార్యక్రమం ద్వారా కలుగుతుందని, ఇంతటి మంచి కార్యక్రమానికి పునాది వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర విద్యా శాఖా మంత్రి నారా లోకేష్‌కు పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్‌కు ధన్యవాదాలు తెలిపారు. చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర పారిశ్రామిక రంగ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, పరిశ్రమల శాఖ మంత్రి భరత్ నగరాభివృద్ధితో పాటు పరిశ్రమల ఏర్పాటు కోసం నిరంతరం పని చేస్తున్నారని, రానున్న రోజుల్లో స్థానిక యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. మంత్రి భరత్ కర్నూలులో ఉర్దూ యూనివర్శిటీ నిర్మాణానికి వ్యక్తిగతంగా రూ.కోటి సహకారం అందిస్తానని ప్రకటించడంతో మైనారిటీ ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని తెలిపారు.

మాట్లాడుతున్న ఆర్ఐఒ లాలప్ప

అధ్యాపకులు తల్లిదండ్రుల పాత్ర ముఖ్యం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో అధ్యాపకులు తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమైందని ఆర్ఐఒ జి. లాలప్ప అన్నారు. శుక్రవారం కర్నూలు కెవిఆర్ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రభు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఆర్ఐఒ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కళాశాల పూర్వ విద్యార్థిని కర్నూలు ఎంపి బస్తీపాటి నాగరాజు సతీమణి జయసుధ పాల్గొన్నారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ చెన్నయ్య, అధ్యాపకులు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం

కల్లూరు మండలంలోని కొంగనపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను శుక్రవారం సన్మానించారు. రాష్ట్రస్థాయి స్విమ్మింగ్, జిమ్నాస్టిక్ , మాల్కం క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులను డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి , మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.కృష్ణ మూర్తి , వ్యాయామ ఉపాధ్యాయులు బి.జయగణపతి, ఉపాధ్యాయులు భాస్కర్, మనోహర్, హరి, మణికుమార్, నాగరాజు, పద్మావతి, మన్సూర్ బాష, నాగరత్న బాలు, నాజియా, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎల్లాకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.